ప్రజాశక్తి
శనివారం 4 జనవరి 2025 5
శ్రీ సత్యసాయి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ టిఎస్.చేతన్

కూటమిలో కుంపటి..!

- బిజెపిపై జెసిపిఆర్ ఆరోపణలు
- బస్సులు తగులబెట్టారంటూ ఫైర్
- ప్రతిగా స్పందించిన బిజెపి నాయకులు
- ఇరువురి మధ్య రాజుకుంటున్న వివాదం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కూటమి నేతల మధ్య కుంపటి రాజుకుంది. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే జెసి.ప్రభాకర్‌రెడ్డి, బిజెపి నేతల మధ్య రెండు రోజులుగా మాటల యుద్ధం నడుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో సీజ్ చేసి అనంతపురం నగరంలో ఉంచిన జెసి దివాకర్ ట్రావెల్స్ బస్సులు గురువారం అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనకు కారణం ప్రమాదం కాదని, బిజెపి నాయకులే చేయించారంటూ జెసి.ప్రభాకర్‌రెడ్డి గురువారం రాత్రి ఓ వీడియోను విడుదల చేశారు. 'వైసిపి ప్రభుత్వ హయాంలోనే నయం, బస్సులను సీజ్ మాత్రమే చేశారు. ఇప్పుడు బిజెపి వాళ్ల ఏకంగా తగులబెట్టారు.' అంటూ ఆ వీడిలో ఘాటుగా ఆరోపించారు. జెసిపిఆర్ వ్యాఖ్యలపై శుక్రవారం నాడు బిజెపి నాయకులు స్పందించారు. వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు ప్రతి విమర్శలు చేశారు. 'ఎవరైనా మాట్లాడేప్పుడు కంట్రోల్ ఉండాలి' అంటూ ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. ఇలా జెసి ప్రభాకర్‌రెడ్డి, బిజెపి నాయకుల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.

వివాదానికి కారణం ఏమిటి..?

జెసి.ప్రభాకర్‌రెడ్డికి, బిజెపి నేతల మధ్య వివాదం వెనుక కారణాలేమిటన్న చర్చ ఇప్పుడు జిల్లాలో నడుస్తోంది. గత కొంత కాలంగా ఈ రకమైన వివాదం నడుస్తూనే ఉంది. ముందుగా ఆర్టీపీపీ నుంచి సిమెంట్ పరిశ్రమకు ఫ్లైయాస్ రవాణా విషయంలో జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి, జెసి.ప్రభాకర్‌రెడ్డికి మధ్య వివాదం నడిచింది. పరస్పరం ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఈ విషయంలో ప్రభాకర్‌రెడ్డి కాస్త వెనక్కు తగ్గి అల్ట్రాటెక్ సిమెంటు యాజమాన్యానికి మీడియా సమావేశం పెట్టి క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఇదే తరహాలో పుట్టపర్తిలో ఒక కాంట్రాక్టు విషయంలో బిజెపి నేతలకు ఆయనకు మధ్య పోటీ నెలకొన్నట్టు సమాచారం. ఈ విషయంలోనూ ముఖ్య నేతకు ఆయనకు మధ్య తేడాలొచ్చాయని ప్రచారం నడుస్తోంది. ఈ క్రమంలోనే నూతన సంవత్సర వేడుకలను తాడిపత్రి పట్టణంలో జెసి ప్రభాకర్‌రెడ్డి నిర్వహిస్తుండగా వాటిపై పలు ఆరోపణలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన బిజెపి మహిళా నేతలు విమర్శలు చేశారు. ఇది జరిగిన మరుసటి రోజే అనంతపురం నగరంలో జెసి.ప్రభాకర్‌రెడ్డికి సంబంధించిన బస్సు దగ్ధమైంది. విద్యుత్ వైర్లు తెగిపడి ఈ ప్రమాదం జరిగిందని గురువారం ప్రచారం జరిగింది. తన బస్సులను బిజెపి నేతలే తగలబెట్టారు అనేలా ప్రభాకర్‌రెడ్డి గురువారం రాత్రి ఓ వీడియోని విడుదల చేస్తూ ఆరోపణలు చేశారు. పనిలో పనిగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డినే మేలని అతను బస్సులు సీజ్ మాత్రమే చేశారు.. వీళ్ల ఏకంగా బస్సులను కాల్చేశారు అని ఆరోపించారు. ఈ ఆరోపణలు ఇప్పుడు జిల్లాలో పెద్ద దుమారం రేపుతున్నాయి. బిజెపి నేతలు మాత్రం ఆయన కంట్రోల్‌లో ఉండి మాట్లాడితే మంచిదంటూ ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఇద్దరు మహిళా బిజెపి నాయకుల పట్ల ఆయన మాట్లాడిన తీరు సరైంది కాదని వ్యాఖ్యనించారు. ఇలా టిడిపి, బిజెపి కూటమి నేతల మధ్య వివాదాలు పెరుగుతుండటం జిల్లా రాజకీయల్లో చర్చనీయాంశం అయ్యింది. భవిష్యత్తులో ఇవి ఏ మలుపు తీసుకుంటాయో వేచి చూడాల్సి ఉంది.

అర్హులందరికీ సదరం ధ్రువీకరణ పత్రాలు
కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలో అర్హులందరికీ సదరం ధ్రువీకరణ పత్రాలు అందించాలని కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులతో మంచంపై ఉంటూ 15వేల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పొందుతున్న వారి ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. దీనిపై ముందస్తు ఏర్పాట్లు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. చక్రాలకే పరిమితమైన, నడవలేక మంచం పైనే ఉంటూ పెన్షన్ పొందుతున్న వారిని గుర్తించేందుకు ప్రత్యేక వైద్యబృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అర్హులను అనర్హులను గుర్తించడానికి మైక్రో యాక్షన్ ప్లాన్ తయారుచేసి టీంలుగా ఏర్పడి వారానికి మూడు రోజులు పాటు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, డిఆర్‌డిఎ, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ఒక డివిజన్ వెరిఫికేషన్ ప్రారంభించాలని, పూర్తి అయిన తరువాత మరొక డివిజన్లో పరిశీలన చేయాలని అన్నారు. మొదటి డివిజన్ పుట్టపర్తి తోనే ప్రారంభించాలన్నారు. ఈ సర్వే కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, జెడ్పి డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, డిఎంహెచ్ఓ ఫిరోజ్ బేగం, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, కమిషనర్ ప్రహల్లాద తదితరులు పాల్గొన్నారు.

నూతన బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మడకశిర

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు తెలిపారు. మడకశిర ఆర్టీసి డిపోనకు కేటాయించిన 2 బస్సులను శుక్రవారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశైలం వెళ్లే భక్తులకు రవాణా సౌకర్యాలు పెంచే ఉద్దేశంతో 2 కొత్త బస్సులు ఏర్పాటు చేశామన్నారు. రానున్న కాలంలో ప్రజలకు ఎలాంటి రవాణా సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు, సదుపాయాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్, రామసుబ్బయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రొద్దంలో యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ విజయభాస్కర్, నాయకులు

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో శుక్రవారం యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ సమక్షంలో ఎంఇఒలు చంద్రశేఖర్, ఎం.సుధాకర్ 2025-డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం రామకృష్ణ, కవిత, లత, యుటిఎఫ్ జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ హసీనాబేగం, సీనియర్ నాయకులు కృష్ణానాయక్, మండల అధ్యక్షులు ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శి జి.రమేష్, రవీంద్రనాథ్, సంశుద్దీన్, సునీత, ప్రమీల, రాధామణి, నాగమణి, రాజశేఖర్, రామాంజనేయులు, వెంకటనాయక్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జిసి.నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎంఇఒ-2 విజయభాస్కర్ యుటిఎఫ్-2025 క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఎంఇఒ మాట్లాడుతూ ఉపాధ్యాయులు వారి హక్కులను పోరాటాల ద్వారా సాధించుకోవాలని, అందుకు సంఘాలు ఎంతగానో తోడ్పడుతున్నా యన్నారు. వారు హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించుకోవాలన్నారు. యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రామ్‌కుమార్, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు సానిపల్లి గంగాధర్, ప్రధాన కార్యదర్శి మారుతి, గౌరవాధ్యక్షులు రమేష్, ట్రెజరర్ నరేష్, శేషాద్రి, ముత్యాలప్ప, రమేష్, వెంకటేషులు, నాగార్జునరెడ్డి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

కొండూరులో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి-లేపాక్షి

మండలంలోని కొండూరు గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా తహశీల్దార్ సౌజన్యలక్ష్మి హాజరై మాట్లాడారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ అధికారులు గ్రామాలకే వచ్చి సదస్సుల ద్వారా పరిష్కరిస్తున్నారన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి సమస్యలపై అర్జీలు ఇస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. సదస్సులో మ్యుటేషన్ కోసం 3, ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం 2, కుల ధ్రువీకరణ పత్రం కోసం 2, పాసుబుక్ రీప్లేస్‌మెంట్ కోసం 4, ఫ్యామిలీ మెంబెర్స్ సర్టిఫికెట్ కోసం 2 అర్జీలు అందాయి. సదస్సులో పంచాయతీ కార్యదర్శి లక్ష్మయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రమీలమ్మ, విఆర్ఒ, సర్పంచి, సిబ్బంది పాల్గొన్నారు.

'వైదిక భవన్' ఏర్పాటుకు చేయూతనందించండి

ప్రజాశక్తి-రొద్దం

వైదిక భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమందేపల్లి గ్రామ బ్రాహ్మణ సంఘం నాయకులు ఎంపి బికె.పార్థసారథికి విన్నవించారు. వారు శుక్రవారం మండలంలోని ఆర్.మరవపల్లి గ్రామం వెళ్లి ఎంపి పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సన్మానించారు. వారు మాట్లాడుతూ 2014-19 సమయంలో ఎమ్మెల్యేగా ఉన్న బికె.పార్థసారథి బ్రాహ్మణ సామాజిక వర్గానికి 20 సెంట్ల స్థలం కేటాయించారని, అందులో వైదిక భవన్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. స్పందించిన ఎంపి తప్పకుండా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి-లేపాక్షి

వైద్య సేవల నిమిత్తం స్థానిక పిహెచ్‌సికి వచ్చే గర్భిణుల కోసం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రమానందన్ కేకును కట్ చేశారు. అనంతరం రమామణి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు రమానందన్‌ను పిహెచ్‌సి వైద్యాధికారి రాజ్‌కుమార్, ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. రమానందన్ మాట్లాడుతూ గర్భిణులకు పౌష్టికాహారం అందించడం పుణ్యఫలమన్నారు. అనంతరం 76 మంది గర్భిణులకు చీర, సారె పంపిణీ చేసి పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, టిడిపి మండల కన్వీనర్ జయప్ప, ఎంపిపి వెంకటరత్నమ్మ, ఎంపిటిసి లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'చారలపిల్లి కథలు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

పట్టణంలోని ఎంక్యూఎ గ్లోబల్ ట్రస్ట్‌లో శుక్రవారం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కోగిర జయచంద్ర అధ్యక్షతన పుస్తక పరిచయ సభ నిర్వహించారు. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డా. వేంపల్లె షరీఫ్ రచించిన 'చారలపిల్లి కథలు' పుస్తక పరిచయ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జాబిలి చాంద్‌బాషా, యోగా గురువు రవిశంకర్ గురూజీ, మాజీసర్పంచి శ్రీనివాసులు, ఎంక్యూఎ గ్రోబల్ ట్రస్ట్ అధ్యక్షులు కలీముల్లా అతిథులుగా హాజరయ్యారు. జాబిలి చాంద్‌బాషా మాట్లాడుతూ డాక్టర్ వేంపల్లి షరీఫ్ కథలు నేటి సామాజంలోని బడుగు, బలహీన వర్గాల జీవన వ్యథలు అన్నారు. ఈ పుస్తకంలో సామరస్యత, మతసామరస్యం, లాంటి అంశాలన్నీ ఉంటాయన్నారు. కథలలోని పాత్రలు బడుగు, బలహీన వర్గాల వ్యథలుగా అనిపిస్తాయన్నారు. రచయిత వేంపల్లె షరీఫ్ మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిన మా ఊరు, మా ప్రాంత ప్రజలు, భాష, పరిస్థితులే కథలు రాయడానికి ప్రేరణ అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శివన్న, సామాజిక సేవకులు మూర్తి, నారాయణస్వామి, క్రిష్టఫర్, అహమ్మద్ హుస్సేన్, జాన్, ప్రియనాథ్ పాల్గొన్నారు.

చారలపిల్లి కథలు పుస్తకావిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి : మంత్రి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే యోచనతో నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈనెల 9న ధర్మవరంలోని సిఎన్‌బి కళ్యాణ మండపంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను మంత్రి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న యువతీ యువకులు ఉద్యోగాల కోసం వివిధ కంపెనీల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వారి కోసం నిర్వహించే ఈ జాబ్‌మేళాకు దేశంలోనే అతిపెద్దవైన దాదాపు 90 కంపెనీలను వస్తున్నాయని చెప్పారు. కావున నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్

విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం అవసరం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -నంబులపూలకుంట

విద్యార్థులకు విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ హైస్కూల్ నందు రోబోటిక్ సెంటర్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడానికి రోబోటిక్ సెంటరును ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఆన్ లైన్ క్లాసులంటూ మొబైల్, ట్యాబ్‌లను వినియోగిస్తున్నారని తెలిపారు. టెక్నాలజీ దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే అని పేర్కొన్నారు. అనంతరం రోబో పనితీరును పరిశీలించారు. రోబోటిక్ సెంటర్ దాత రెబ్బా హరిప్రసాద్, రెబ్బా ధృవ్‌ను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ సుబ్బిరెడ్డి, ఎంపిడిఒ అంజినప్ప, తహశీల్దార్ దేవేంద్ర నాయక్,ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు శిరీష, ఈవోఆర్డీ మాధవ రెడ్డి, టిడిపి నాయకులు దండే రవి, అంజనప్ప నాయుడు, పాలగిరి భాషా, నరసింహులు తదితరులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోబోటిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

ఆర్టీసీ డిపోలో సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-మడకశిర

మడకశిర ఆర్టీసీ డిపోలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు జిఎండి.రఫిక్, డిజెపి నాయుడు ఆధ్వర్యంలో విన్నవించారు. వారు మాట్లాడుతూ శ్రీశైలం సర్వీస్ 966 కి.మీ ఉన్నప్పటికీ రెండు రోజుల పని వేతనం ఇస్తున్నారన్నారు. ఈ శ్రమ దోపిడీని నివారించి మూడు దినాల పని వేతనం ఇప్పించి మూడు మాస్టర్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్టాండ్‌లోనే మడకశిర డిపో మేనేజర్ కార్యాలయం నిర్మించాలన్నారు. జీడిమెట్ల-హైదరాబాద్-మడకశిర సర్వీసును పున్నప్రారంభించాలన్నారు.

తిప్పేస్వామికి వినతి ఇస్తున్న నాయకులు

సైన్స్ ఫేర్‌లో ఎంజెపి విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-రొద్దం

పుట్టపర్తిలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్(విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన)లో మండలంలోని ఎంజెపి పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న రామ్‌చరణ్ తృతీయ స్థానంలో నిలిచినట్లు సైన్స్ టీచర్ లక్ష్మినారాయణ తెలిపారు. రామ్‌చరణ్‌ను పాఠశాల ప్రిన్సిపల్ అనితారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

అధికారుల నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న రామ్‌చరణ్

'కిశోరి వికాసం'పై అవగాహన

ప్రజాశక్తి-లేపాక్షి

'కిశోరి వికాసం' కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఎంపిడిఒ నరసింహమూర్తి తెలిపారు. స్థానిక ఉర్దూ పాఠశాలలో శుక్రవారం 'కిశోరి వికాసం' పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడమే లక్ష్యమన్నారు. ప్రతి గ్రామంలో బాలికల సంఘాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ సిడిపిఒ శాంతలక్ష్మి మాట్లాడుతూ కిశోరి బాలికలకు సరైన విజ్ఞానం అందించి జీవితంలో అన్ని విధాలా ఎదిగేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. మానవ అక్రమరవాణా, మాదక ద్రవ్యాలు, ప్రపంచానికి సవాళ్లుగా నిలుస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు సరైన అవగాహన, సమిష్టి కృషి అవసరమన్నారు. బాలికలు అన్ని విధాలా ఎదగడానికి ఉన్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ట భాగస్వామ్యం ఉండాలన్నారు. డ్రాపౌవుట్స్‌ను తిరిగి చదువుకొనేలా ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమలో సర్పంచి ఆదినారాయణ, ఎంఇఒ నాగరాజునాయక్, అంగన్వాడీ కార్యకర్తలు ధనమ్మ, భాగ్యమ్మ, గౌరమ్మ, ఎఎన్ఎంలు, మహిళా పోలీస్‌లు పాల్గొన్నారు.

అగళి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో 'బాల్య వివాహాలను అరికడదాం' అంశంపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధికారులు బాల్య వివాహం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే 1098 నెంబర్‌కి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుబ్బారావు, అంగన్వాడీ సూపర్‌వైజర్ లీలావతి, ప్రభుత్వ వైద్యాధికారి గాయత్రి హెచ్ఎం రవికుమార్, గోవిందరాజ్, మండల అధికారులు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

లేపాక్షిలో 'కిశోరి వికాసం' సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

సావిత్రిబాయి పూలేకు నివాళి

ప్రజాశక్తి-మడకశిర

మండలంలోని ఆమిదాలగొంది జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్ఎం వెంకటేశులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్ మాట్లాడుతూ ఆమె చదువుకొని తొలి బాలికల పాఠశాలను నెలకొల్పిందన్నారు. బాలికల విద్య, స్త్రీల హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. బాల్యవివాహాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘసంస్కర్త అన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని నేటితరం బాలికలు చదువుకోవాలని, నేటికీ సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

మడకశిర రూరల్ : మండలంలోని రేకులకుంట జడ్పీ హైస్కూల్‌లో సావిత్రిబాయిపూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే హెచ్ఎం గిరిజ, ఉపాధ్యాయురాళ్ల విజయభార్గవి, బషీరున్‌బేగం, సాయిప్రభలను ఉపాధ్యాయులు మాధవరెడ్డి, మహలింగప్ప, వేదాచలం, కుళ్లాయప్ప, దినకర్, రామాంజనేయులు, హనుమంతరాయప్ప, శివశంకర్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే పాపసానిపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రామకృష్ణ ఆధ్వర్యంలో, జిల్లేడుగుంట ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం భూతన్న ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయురాళ్లు సుధారాణి, సునీత, ఇందిరమ్మ, లలితమ్మలను హెచ్ఎం భూతన్న, ఉపాధ్యాయులు కరియన్న, రామాంజనేయులు, విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

రేకులకుంట పాఠశాలలో ఉపాధ్యాయురాళ్లను సన్మానించిన ఉపాధ్యాయులు

సమ్మె కాలం ఒప్పంద జీవోలను అమలు చేయాలి

మున్సిపల్ కార్యాలయాల ఎదుట నిరసనలో సిఐటియు నాయకులు

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న హిందూపురం నాయకులు

వినతిపత్రం అందజేస్తున్న ధర్మవరం నాయకులు


వినతిపత్రం అందజేస్తున్న పెనుకొండ నాయకులు

ప్రజాశక్తి- హిందూపురం

గత సమ్మె కాలపు ఒప్పంద హామీ జీవోను తక్షణమే అమలు చేయాలని మున్సిపల్ పారిశుధ్య వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ పారిశుధ్య వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో పారిశుధ్య కార్మికులు నిరసన ర్యాలీ చేపట్టి, మున్సిపల్ కమిషనర్ చాంబర్ ముందు నిరసన వ్యక్తం చేసి, నినదాలు చేశారు. సమస్యలపై కమిషనర్ సంఘం శ్రీనివాసులకు వినతిని ఇచ్చారు. ఈ నిరసన సందర్భంగా జగదీష్ మాట్లాడుతు గత ప్రభుత్వ హయాంలో 16 రోజుల పాటు చేసిన సమ్మె కాలంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్, ఔట్సోర్సింగ్, ఇంజనీరింగ్, ఎన్ఎంఆర్, అదనపు కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. అయితే ఇచ్చిన హామీలలో ఇప్పటి వరకు నెరవేర్చిందేమీ లేదన్నారు. పట్టణ జనాభాకి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచడంలో విఫలమయ్యారన్నారు. ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని లేని పక్షంలో దశలవారీగా ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, మున్సిపల్ పారిశుధ్య వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి బాబయ్య, రామచంద్ర, గుర్నాథ్, చంద్ర, హనుమంతు, నారాయణ మూర్తి, మహిళా నాయకురాలు కవితమ్మ, ఓబులమ్మ, మహేశ్వరమ్మ, సుబ్బలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : మున్సిపల్ కార్మికులకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ అవుట్ సోర్సింగ్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత16రోజుల సమ్మెకాలంలో ఒప్పంద జీవో కాపీలను విడుదల చేయాలన్నారు. ఇంజినీరింగ్ సెక్షన్‌లో 25సంవత్సరాలనుండి పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేదన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జెవి రమణ, కో కన్వీనర్ అయూబ్ ఖాన్, ఇంజినీరింగ్ సెక్షన్ యూనియన్ నాయకులు అనిల్ కుమార్, బొగ్గు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి, సిఐటియు మండల నాయకులు పైపల్లి గంగాధర్, పెడపల్లి బాబా హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులతో కలసి మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ ధర్నా చేపట్టి నిరసన తెలుపుతున్నామన్నారు. కార్మికులకు గతంలో రాతపూర్వకంగా ఇచ్చిన హామీ జీవోలు విడుదల చేయాలని ఇంజనీరింగ్ కార్మికులకు జీవో 36 మేరకు 26వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రిస్కు అలవెన్స్, అవసరమైన పరికరాలు అందజేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు ప్రమాదబీమా ఏడు లక్షల రూపాయలకు పెంచాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు పరచాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాదకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు రమేష్, రమణ, గణేష్, సాయి, మోహన్, సద్దాం, నాగార్జున, రామయ్య, గోవిందు, నరసింహులు, నారాయణమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ టౌన్ : రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత ఇలాఖాలో నగర పంచాయతీ అధికారులు విధి నిర్వహణలో సమయపాలన పాటించడం లేదని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ విమర్శించారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ కార్మికుల సమస్యలపై చేపట్టిన ఆందోళనలో భాగంగా శుక్రవారం సిఐటియు నాయకులు, కార్మికులు నగర పంచాయతీ కార్యాలయంలో అధికారు లకు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లగా ఉదయం 10:30 గంటలైనా ఏ ఒక్క అధికారి అందుబాటులో లేకపోవడంతో ఖాళీ కుర్చీకి వినత పత్రం ఇచ్చారు. రమేష్ మాట్లాడుతూ మంత్రి నియోజకవర్గంలోనే ఇలా ఉంటే మిగిలిన ప్రాంతాల్లో పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బాధ్యతగా పని చేయాల్సిన అధికారులే ఇలా నిర్లక్ష్యం వహించడం ఏంటని మండిపడ్డారు. జిల్లా ఉన్నతధికారులు స్పందించి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, పట్టణ జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు చిన్న వెంకటేష్, నరసింహులు, ప్రసాద్, భాస్కర్, సూరి, లక్ష్మీదేవి, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్లు పట్టివేత

ప్రజాశక్తి - బత్తలపల్లి

చిత్రావతి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు బత్తలపల్లి. పోలీసులు తెలపారు. శుక్రవారం మండలంలోని గరిశలపల్లి సమీపంలోని చిత్రావతి నది నుంచి రెండు టిప్పర్లలో ఎలాంటి అనుమతులు లేకుండా ఆక్రమంగా ఇసుక తరలిస్తుండగా యర్రాయపల్లి క్రాస్ వద్ద వీటినిస్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి, అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు వారు తెలిపారు. రెండు టిప్పర్లు అనంతపురం పట్టణానికి చెందినవిగా గుర్తించినట్లు తెలిపారు. ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పట్టాలిచ్చిన తర్వాతే రీ సర్వే చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - నంబులపూలకుంట

సాగులో ఉన్నరైతులకు పట్టాలిచ్చిన తరువాతనే భూ సర్వే చేయాలని సిపిఎం మండల నాయకులు నాగరాజు, గంగిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవార ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గౌతనపల్లి మరికొమ్మ దిన్నే వంకమద్ది గ్రామాలలో రహస్యంగా భూ సర్వే చేస్తున్నారని విమర్శించారు. చాలా ఏళ్లుగా పలువురు రైతులు భూములను నమ్ముకొని వ్యవసాయము చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు వారికి తెలియకుండా తహశీల్దార్ కార్యాలయం వారు భూ సర్వే చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు తెలియకుండా సర్వే చేస్తే సిపిఎం ఆధ్వర్యంలో సర్వేను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణ పలువురు రైతులు పాల్గొన్నారు

9 నుంచి సంక్రాంతి మెగా క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్తచెరువు మండల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సెలవుల్లో కొత్తచెరువు లోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంక్రాంతి మెగా టోర్నమెంట్‌ను ఈనెల 09 నుంచి 19వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టోర్నీలో పాల్గొనే జట్లు ఈనెల 8 మధ్యాహ్నం 12 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. టోరీన విజేత జట్టుకి 50వేల రూపాయలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకి 25వేల రూపాయలు అందజేయనున్నట్లు వివరించారు. టోర్నమెంట్ టెన్నిస్ బాల్ తో నిర్వహిస్తున్నామన్నారు. టోర్నమెంట్లో పాల్గొనే జట్లు వెయ్యిరూపాయల ఎంట్రీ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకుభాస్కర్ బాబు 9908756785, అజాం 9121523294 సెల్‌నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

విశ్వదీప్తి పాఠశాలలో వెజిటబుల్ డే

ప్రజాశక్తి - పరిగి

మండల కేంద్రంలోని విశ్వదీప్తి పాఠశాలలో శుక్రవారం ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్ డేను ఘనంగా నిర్వహించారు. కూరగాయలు వల్ల ఆరోగ్యం మెరుగుదల పండ్ల నుండి వచ్చే విటమిన్, పౌష్టిక విలువలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, నరేష్, ఉపాధ్యాయులు ఆశ, సుహాసిని పాల్గొన్నారు.

రాగిపంట సాగుపై అవగాహన

ప్రజాశక్తి-హిందూపురం

రాగి పంట సాగు విస్తీర్ణాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించేందుకు రైతులు తగిన చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్ సూచించారు. శుక్రవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని సంతేబిదనూరు, బేవినహళ్లి గ్రామాల్లో రాగి పంట విస్తీర్ణం పెంపుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవాకేంద్ర సిబ్బంది రవి, హరికృష్ణ, రాజేష్, శరత్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతికి సహకరించండి

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి మున్సిపాలిటీ ప్రగతికి పట్టణ ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కోరారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ హాల్ నందు మున్సిపల్ రిజిస్ట్రేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వేసిన ప్లాట్లకు, ఖాళీస్థలాలకు చెందిన యాజమానులు ఖాళీజాగా పన్నులు చెల్లించాలన్నారు. కొత్తగా ఖాళీజాగాపన్నులు వేసుకొనుటకు మునిసిపల్ సిబ్బంది సంప్రదించి ఖాళీ జాగాపన్నులు వేయించుకోవాలన్నారు. ఈనెల 3. నుండి ఖాళీ స్థలములు విక్రయాలకు సంబంధించిన ఖాళీజాగాపన్నులు లేనట్లయితే రిజిస్టర్ కార్యాలయంలో క్రయవిక్రయాలు జరుగవని చెప్పారు. పట్టణంలో ఇంటిపన్నులు, నీటిపన్నులు, ఇప్పటికే వేయబడిన ఖాళీజాగా పన్నులు ప్రజలు చెల్లించి పట్టణ ప్రగతికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనరు కిరణ్ కుమార్, సబ్-రిజిస్ట్రార్ శ్రీనివాసులు, మున్సిపల్, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు

ప్రజాశక్తి - బత్తలపల్లి

మండల కేంద్రంలో అధికారులు కంది పంట పంట కోత ప్రయోగాలను నిర్వహించారు. శుక్రవారం గ్రామంలోని రైతులు కళావతి, హరిప్రసాద్‌కు చెందిన కంది పొలంలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. దిగుబడిని అంచనావేశారు. ఈ కార్యక్రమంలో ఎఒ ఓబిరెడ్డి, విహెచ్ఎ హరిప్రియ, బీమా కంపెనీ కోఆర్డినేటర్ మంజునాథ్, సురేంద్ర బాబు, ఎఎస్ఒ డాక్టర్ లక్ష్మీ నరసింహ శర్మ, రైతులు పాల్గొన్నారు.

కిశోరి వికాసం పై శిక్షణ

ప్రజాశక్తి - గాండ్లపెంట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కిశోరి వికాసంపై శిక్షణ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ శ్రీనివాసులు, ఎపిఎం సూర్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు, రక్తహీనత, ఉమెన్ హెల్ప్ లైన్, సైబర్ నేరగాళ్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్, సచివాలయ, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోడౌన్ తనిఖీ

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని బత్తలపల్లి రోడ్ మార్కెట్ యార్డులో గల పౌరసరఫరాల గోడౌన్‌ను ఆర్డీవో మహేష్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్‌లో ఉన్న నిత్యావసర సరుకులను పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి స్టాకు నిల్వ, విక్రయ నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే స్టోర్లకు తగిన నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోడౌన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

గర్భిణులు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల అర్బన్ హెల్త్ సెంటర్లో గర్భిణులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వేణుగోపాల్ , కార్యదర్శి మంజునాథ్, కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు రామకృష్ణ, గట్టు వెంకటేష్, శివానంద తదితరులు పాల్గొన్నారు.

'పది' స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండల పరిధిలోని రెక్కమాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యుటిఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం పంపిణీ చేసినట్లు హెచ్ఎం ఆదినారాయణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ తయారుచేసిన మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 10వ తరగతి విద్యార్థులకు రెక్క మానుకు చెందిన కె సుధాకర్ సొంతఖర్చుతో 24 మంది విద్యార్థులకు మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ నాయకులు ఖాదర్‌బాషా, నారాయణ రెడ్డి, కృష్ణచైతన్య, ఉపాధ్యాయులు నరసింహులు, విజయకృష్ణ, ఫిరోజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

హిందూపురం :పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని యుటిఎఫ్ నాయకులు సూచించారు. శుక్రవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని సంతేబిదనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎల్.అనిల్ కుమార్ సౌజన్యంతో పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లను వితరణగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన మోడల్ పేపర్లను యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జిహెచ్ బాబు తదితరులు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రంగనాథ్, ముత్యాలప్ప, పి.బాబు, చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్టడీమెటీరియల్‌తో గాండ్లపెంట మండల విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రతి కార్యకర్తకూ ప్రాధాన్యతనిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కదిరి టౌన్

కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణం సమీపంలోని పివిఆర్ గ్రాండ్‌లో టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థాయి నాయకులు మాట్లాడుతూ తాము గతంలో ప్రతిపక్షంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నామని ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపు కోసం సాయి శక్తుల కృషి చేశామని ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయిందని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన తమను మండల పార్టీ కన్వీనర్లు మండల నాయకులు పూర్తిగా విస్మరించారని వాపోయారు. ఎన్నికల ముందు వైసీపీ నుండి పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యతస్తున్నారని తమన పట్టించుకోవడంలేదని చెప్పారు. స్పందించిన ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ పార్టీలోకి నాయకులు వస్తుంటారు పోతుంటారని కార్యకర్తలే పార్టీకి పునాదని అన్నారు. పార్టీలో కందికుంట ఉన్నన్నాళ్ళు కార్యకర్తలకు ఎల్లప్పుడూ సముచిత స్థానం గుర్తింపు ఉంటుందని ఏ కార్యకర్తను విస్మరించే ప్రసక్తి లేదని చెప్పారు. ఈ సమావేశంలో ఆయా మండలాలకన్వీనర్లు టిడిపి పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

పర్యావరణ పరిరక్షణకు మరో చిప్కో ఉద్యమం

పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్‌నాయుడు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

పర్యావరణ పరిరక్షణకు మరో చిప్కో ఉద్యమం అవసరమని పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు అన్నారు. శుక్రవారం పట్టణంలోని చిన్నపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌నాయుడు మాట్లాడుతూ డెహ్రాడూన్ పరిసర ప్రాంతాల్లో వృక్షాలను విచ్చలవిడిగా నరికి వేస్తున్నడంతో అక్కడి పర్యావరణ వేత్త సుందర్లాల్ బహుగుణ చెట్టును కౌగిలించుకుని మొదట తనని నరికి చెట్టును నరకండి అంటూ ఉద్యమం చేపట్టారన్నారు. ఇదే చిప్కో ఉద్యమంగా దేశంలో ప్రసిద్ధి గాంచిందన్నారు. ప్రస్తుతం ఉమ్మడి కరువు జిల్లాలైన అనంతపురం, సత్య సాయి జిల్లాలో అలాంటి ఉద్యమం అవసరమన్నారు. సమస్త జీవరాశులకు జీవధారమైన ప్రకృతిని కాపాడుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం వాల్టా చట్టం అమలు చేస్తోందని ఎవరు చెట్టు నరికినా అడ్డుకోవాలని విద్యార్థి దశమించే పర్యావరణం పై అవగాహన కల్పించుకొని ప్రకృతిని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మావతితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న భాస్కర్‌నాయుడు

బుక్కపట్నం విద్యార్థికి బంగారు పతకం

బుక్కపట్నం : బుక్కపట్నం బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి గణేష్ రెడ్డి బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయిలో తన ప్రత్యేకతను చాటుకుని తాను చదివిన పాఠశాలకు ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాడు. విజయవాడలోని కృష్ణలంక గవర్నమెంట్ కాలేజీలో జరిగిన అండర్ 17 స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీలలో అండర్ 17 విభాగం 82 కేజీల కేటగిరి 250 కేజీల విభాగంలో పాల్గొన్న గణేష్‌రెడ్డి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. ఇదే విద్యార్థి గత సంవత్సరంలో అండర్ 17 విభాగంలో సిల్వర్ పతకాన్ని సాధించాడు. బంగారు పతకాన్ని సాధించిన విద్యార్థి గణేష్ రెడ్డిని ప్రధానోపాధ్యాయుడు జగదీష్, పీడీ నాగరాజు ఉపాధ్యాయులు అభినందించారు.

బాలయ్యను విమర్శించే నైతికత ఉషశ్రీ చరణ్‌కు లేదు : టిడిపి

ప్రజాశక్తి - చిలమత్తూరు

హిందూపురం నియోజక వర్గ ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ ను విమర్శించే అర్హత, నైతికత వైసిపి నేత ఉషశ్రీ చరణ్ కి లేదని రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం కొడికొండ చెక్‌పోస్టు వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిలమత్తూరు మండలం పెద్దన పల్లిలో జరిగిన ఓ గొడవను ప్రస్తావిస్తూ టీడీపీ మండల కన్వీనర్ రంగారెడ్డిపై అభాండాలు వేస్తూ ఆరోపణలు చేయడం తగదని అన్నారు. మండల కన్వీనర్ రంగారెడ్డి వ్యక్తిత్వం ఎలాంటిదో నియోజకవర్గ ప్రజలకు తెలుసని అన్నారు. నందమూరి బాలక్రిష్ణ పరిపాలన నియోజక వర్గంలో ఎలా ఉందో ఈ నియోజక వర్గ ప్రజలకు బాగా తెలుసని అన్నారు. ఎక్కడ నుండో వచ్చి మంత్రిగా ఉన్న ఉషశ్రీ చేసిన భూ కబ్జాలు,సెటిల్ మెంట్ లు,దందాలు, బెదిరింపులు అందరికీ తెలుసని వాటిని ఇక్కడ అన్వయించడం చెల్లుబాటు కాదని ఆరోపించారు. హిందూపురం నియోజక వర్గం గురించి మాట్లాడే సమయంలో జాగ్రత్తగా మాట్లాడని హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు శ్రీదేవి, బయపరెడ్డి,వెంకటనరసప్ప, తిప్పారెడ్డి, విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్ , మల్లరెడ్డి, సోము, రఘునాథ్ రెడ్డి, అశ్వర్థప్ప, ఈచంద్రానాయక్, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు

బాలికా విద్యను ప్రోత్సహించండి

శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ దిల్షాద్

జిల్లా వ్యాప్తంగా సావిత్రిబాయి పూలే జయంతి

సమావేశంలో మాట్లాడుతున్న దిల్షాద్

కొత్తచెరువులో విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

సావిత్రి బాయి పూలే లాంటి గొప్ప సంఘ సంస్కర్త జననంతో భారతదేశంలో బాలికా విద్యకు అంకురార్పణ జరిగిందని శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ దిల్షాద్ పేర్కొన్నారు. అలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వాలు బాలికా విద్యను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతినిశుక్రవారం సిఐటియు, కెవిపిఎస్, ఐద్వా, ఎస్ఎఫ్ఐల అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి ఆద్వర్యంలో పట్టణంలోని ఎస్‌డిజిఎస్ కళాశాలలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇందిరా పార్కులో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ దిల్షాద్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బాలికలు, మహిళల విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు రాయుడు, సరస్వతి, జ్యోతి, గంగమ్మ, అనిత, శశికళ, ఆది లక్ష్మమ్మ, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు అరుణమ్మ, ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి నాగమణి, ఐద్వా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు గంగమ్మలు ఎస్ఎఫ్ఐ నాయకులు హసేన్, ఆఫ్రీద్, విశ్వనాథ్, నరసింహమూర్తి, హుస్సేన్, ఇంతియాజ్, మంజునాథ్, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. బిఎస్‌పి ఆద్వర్యంలో పట్టణంలోని ఆబాద్‌పేటలోని బిఎస్‌పి కార్యలయంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిని నిర్వహించారు అదే విధంగా పట్టణంలోని ఎన్ఎస్‌పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రి కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి ఆద్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, అధ్యాపకులు డాక్టర్ యశోదాదేవి, రవినాయక్, పార్వతి, సరస్వతి, భోజప్ప, సుబ్బరాయుడు, అశ్వర్థప్ప, కళావతి, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : మహిళల హక్కుల కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి ఆదర్శనీయమని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జాన్ అన్నారు. శుక్రవారం కదిరి పట్టణంలోని కేజీబీవీలో ఎస్ఎఫ్ఐ ,ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని విద్యార్థులతో కలిసి నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంనాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళలకు మంచి భవిష్యత్ కోసం తొలి బాలికల పాఠశాలను నెలకొల్పిందన్నారు. మహిళల విద్య కోసం, స్త్రీల హక్కుల కోసం సావిత్రిబాయి పూలే పోరాడారని గుర్తు చేశారు. బాల్యవివాహాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు. తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఆమె స్ఫూర్తి ఆదర్శంగా తీసుకొని నేటితరం బాలికలు చదువుకోవాలని, సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, నాయకులు రమణమ్మ, మున్ని, అమ్మాజన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జాన్, నాయకులు అఖిల్, జీలన్, విజయ తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : మహిళాభివృద్ధికి వారి హక్కుల కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పవన్, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి అంజి, తెలిపారు. కొత్త చెరువులోనే గాంధీనగర్ పాఠశాల ఆవరణంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముత్యాలు, నాయకులు శంకర్ రెడ్డి, శ్రావణి ,హెచ్ఎం శివయ్య చౌదరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ :పుట్టపర్తి మండల వనరుల కేంద్రంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం. ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఎంఇఒ బి.ప్రసాద్‌తో పాటు వైయస్సార్‌టిఎఫ్ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పి వి రమణారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బి. వెంకట రత్నం, ఉపాధ్యాయులు రజనీకాంత్ రెడ్డి, సునీత, శకుంతల రాధారాణి, రేణుకా ప్రశాంతి,వనిత ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు .ఈ సందర్భంగా జ్యోతీ రావు పూలే మహిళల విద్యాభివృద్ధికి చేసిన సేవలను కొనయాడారు. అనంతరం జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ముదిగుబ్బ : స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఇఒలు వేమన్నారాయణ, రమణప్ప ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న 22 మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. సావిత్రిబాయి పూలే చేసిన సేవలను ఈసందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : బహుజన ప్రజా పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఆర్ హరిప్రసాద్ బహుజన్ ఎస్ ఇర్ఫాన్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ప్రసన్న కుమారి, బహుజన నాయకులు మనోహర, వీర విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.